నమస్తే తెలంగాణ
నిపుణ II
Guide to Excellence
www.ntnews.com,
www.facebook.com/ntnipuna
పోటీపరీక్షల ప్రత్యేకం
బుధవారం 25 అక్టోబర్ 2023

టైడల్ అడవులకు మరో పేరేమిటి?
మాంగ్రూవ్ అడవులు

వంటచెరకు ఎక్కువగా ఏ అడవుల నుంచి లభ్యమవుతుంది?
చిట్టడవులు

నీలగిరి పర్వతాలు ఏ శ్రేణికి చెందినవి?
పశ్చిమ కనుమలు

హిందూ మహాసము ద్రంలో ఏర్పడే చక్రవాతాలు?
సైక్లోన్‌లు

# ధ్రువ ప్రాంతాలు శీతలంగా ఉండటానికి కారణం?

గ్రూప్స్ ప్రత్యేకం
జాగ్రఫీ



560. సూర్యచంద్రుల గురుత్వాకర్షణ శక్తి వల్ల ఏర్పడేది?
1. సముద్ర ప్రవాహాలు
2. ఆటుపోట్లు
3. భూకంపాలు 4. అగ్ని శిలలు

561. కింది వాటిలో ఏది అయన రుతుపవన ప్రాంతం కాదు?
1. ఇండియా 2. బంగ్లాదేశ్
3. అమెరికా 4. బర్మా

562. ఏ ప్రాంతం పండ్ల తోటల పెంపకానికి అనుకూలమైనది?
1. ఎడారి ప్రాంతం
2. మిడిటేరియల్ ప్రాంతం
3. రుతుపవన ప్రాంతం
4. గడ్డి మైదానాలు

563. కింది వాటిని సరైన క్రమంలో గుర్తించండి.
ఎ. స్ట్రాటో ఆవరణం బి. ట్రోపో ఆవరణం
సి. ఐనో ఆవరణం డి. మీసో ఆవరణం
1. బి, సి, ఎ, సి 2. బి, ఎ, సి, డి
3. బి, డి, సి, ఎ 4. బి, ఎ, డి, సి

564. కింది వాటిలో ఒక క్రమ పద్ధతిలో వీచే పవనాలు?
1. వ్యాపార పవనాలు
2. పశ్చిమ పవనాలు
3. రుతు పవనాలు 4. ధ్రువ పవనాలు

565. భూకంపాలు వేటి వల్ల సంభవిస్తాయి?
1. సముద్ర పవనాలు
2. అగ్ని పర్వతాలు
3. సమశీతల చక్రవాతాలు
4. భూగర్భంలో ఒత్తిడి వల్ల

566. 'హైసోహైట్' అంటే?
1. సమపీడనం 2. సమ ఉష్ణోగ్రత
3. సమ సూర్యకాంతి
4. సమ వర్షపాత రేఖలు

567. వ్యాపార పవనాలు వీచేదిశ?
1. భూమధ్యరేఖా ప్రాంతం నుంచి ఉప అయన రేఖా ప్రాంతానికి
2. ఉప అయన రేఖాప్రాంతం నుంచి భూమధ్య రేఖా ప్రాంతానికి
3. ధ్రువాల నుంచి ధ్రువ ప్రాంతానికి
4. ఉపధ్రువ ప్రాంతం నుంచి ధ్రువ ప్రాంతానికి

568. భూమధ్య రేఖకు ఉత్తర, దక్షిణ ప్రాంతంలో ఒక ప్రాంతపు కోణీయ దూరం?
1. రేఖాంశం 2. మధ్య రేఖాంశం
3. అయనం 4. అక్షాంశం

569. ధ్రువ ప్రాంతాలు శీతలంగా ఉండటానికి కారణం?
1. శుష్క భూమి అవడం
2. వర్షపాతం అధికంగా ఉండటం
3. సూర్యకిరణాలు ఏటవాలుగా పడటం
4. మంచు అధికంగా ఉండటం

570. సూర్యుని చుట్టూ తిరిగే గ్రహాల కక్ష్య ఏ ఆకారంలో ఉంటుంది?
1. గుండ్రంగా 2. దీర్ఘంగా
3. దీర్ఘ వృత్తాకారంగా
4. దీర్ఘ చతురస్రాకారంగా

571. తీవ్రమైన యాభైలు ఏ పవన వ్యవస్థ?
1. తూర్పు పవన వ్యవస్థ
2. పశ్చిమ పవనాలు
3. చక్రవాతాలు 4. తుఫాన్‌లు

572. స్థానిక కాలం కింది వాటిలో దేనిపై ఆధారపడి ఉంటుంది?
1. శీతోష్ణస్థితి 2. అక్షాంశాలు
3. సూర్యోదయం 4. ఉష్ణోగ్రత

573. సముద్రమట్టం నుంచి ఎత్తు పెరిగేకొద్దీ వాతావరణ పీడన ఉష్ణోగ్రత?
1. పెరిగి తగ్గుతుంది
2. తగ్గి పెరుగుతుంది
3. పెరుగుతుంది 4. తగ్గుతుంది

574. ఖండాంతర్గత ప్రాంతంలో ఉష్ణోగ్రత సాధారణంగా?
1. సుమారుగా ఉంటుంది
2. తక్కువగా ఉంటుంది.
3. ఎక్కువగా ఉంటుంది
4. ఒకే మాదిరిగా ఉంటుంది

575. పొగమంచు ఏర్పడటానికి కారణం?
1. ధూళి కణాలపై నీటి ఆవిరి ద్రవీభవించడం వల్ల
2. తేమగాలి ఉష్ణోగ్రత పెరగటం వల్ల
3. పొడిగాలి ఉష్ణోగ్రత తగ్గడం వల్ల
4. అధిక సంఖ్యలో ధూళి కణాలుండటం వల్ల

576. సూర్యుడు తూర్పున ఉదయించటానికి కారణం?
1. సూర్యుడు తూర్పున ఉండటం వల్ల
2. భూమి పశ్చిమం నుంచి తూర్పునకు తిరగడం వల్ల
3. సూర్యుడు తన చుట్టూ తాను తిరగడం వల్ల
4. 66 1/2 డిగ్రీల వద్ద భూమి వాలి ఉండటం వల్ల

577. వాతావరణంలో నీటి ఆవిరి?
1. ఉష్ణోగ్రత పెరిగేకొద్దీ పెరుగుతుంది
2. ఉష్ణోగ్రత పెరిగేకొద్దీ తగ్గుతుంది
3. ఉష్ణోగ్రత మార్పు చెందినా స్థిరంగా ఉంటుంది
4. ఏదీ కాదు

578. వాతావరణంలో ఓజోన్ వాయువు ప్రాముఖ్యం?
1. ఇది భూమిని అల్ట్రా వయోలెట్ కిరణాల నుంచి సంరక్షిస్తుంది
2. ఇది ద్రవీభవనం చెందడానికి సహాయపడుతుంది
3. ఇది మేఘాలు ఏర్పడటానికి సహాయపడుతుంది
4. ఇది రేడియో తరంగాలను పరావర్తనం చేస్తుంది

579. హిమాలయ పర్వతాల్లోని శిలలు?
1. అగ్ని శిలలు 2. రూపాంతర శిలలు
3. గ్రానైట్ శిలలు 4. అవక్షేప శిలలు

580. తడిగా ఉన్నప్పుడు నేల ఉబ్బి, పొడిగా ఉన్నప్పుడు బీటలు వారే నేల మృత్తిక ఏది?
1. ఒండలి నేల 2. ఎర్రరేగడి నేల
3. నల్లరేగడి నేల 4. లాటరైట్ నేల

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 560-2 | 561-3 | 562-2 | 563-4 |
| 564-3 | 565-4 | 566-4 | 567-2 |
| 568-4 | 569-3 | 570-3 | 571-2 |
| 572-3 | 573-4 | 574-3 | 575-1 |
| 576-2 | 577-1 | 578-1 | 579-4 |
| 580-3 | | | |

581. అక్టోబర్ మాస వేడికి ప్రధాన కారణం?
1. అధికస్థాయి ఆర్ధ్రతతో కూడిన అధిక ఉష్ణోగ్రత
2. వేడి అయిన పొడి వాతావరణం
3. చాలా తక్కువ పవనాల వేగం
4. సింధూ – గంగా మైదానాల మీద అల్పపీడన వ్యవస్థలు

582. పర్వత వాలులపై కట్టలు కట్టి చేసే సాగు?
1. ట్రక్కు వ్యవసాయం
2. ఏటవాలు వ్యవసాయం
3. కొండ వ్యవసాయం
4. కాంటూర్ వ్యవసాయం

583. నదీ ముఖ ద్వారాల వద్ద పెరిగే అడవులను ఏమని పిలుస్తారు?
1. గడ్డి అడవులు 2. ముళ్ల అడవులు
3. లిట్టోరల్ అడవులు
4. ఆకురాల్చే అడవులు

584. చందన వృక్షాలు సాధారణంగా ఏ రకం అడవుల్లో ఉంటాయి?
1. అయనరేఖా సతత హరితారణ్యాలు
2. ఆల్పైన్ అడవులు
3. అయన రేఖా శుష్క ప్రాంతాల అడవులు
4. అయన రేఖా ఆకురాల్చే అడవులు

585. పర్వత ప్రాంతాల్లో నేలకోతను ఏ విధంగా అరికట్టవచ్చు?
1. భూములను క్రమంతప్పకుండా దున్నడం
2. టెర్రస్ వ్యవసాయం
3. పెద్ద వృక్షాలను నరికేసి భూమిని శుభ్రం చేయడం
4. రోడ్లు వేయడం

586. విస్తృత వ్యవసాయ లక్షణాలు?
1. విస్తారమైన భూకమతాలు
2. అధిక శ్రామిక శక్తి
3. అధిక యంత్రీకరణ
4. తక్కువ భూమి వినియోగం

587. కింది వాటిలో సాంద్రత వ్యవసాయ లక్షణాలు?
ఎ. తక్కువ పెట్టుబడి
బి. అధిక జన సాంద్రత
సి. చిన్న కమతాలు
డి. అధిక యంత్రీకరణ
1. ఎ, బి 2. బి, సి, డి
3. ఎ, బి, సి, డి 4. ఎ, బి, సి

588. నీటి ప్రవాహం వల్ల కలిగే నేల క్రమక్షయాన్ని దేని ద్వారా అరికట్టవచ్చు?
1. అడవుల పెంపకం
2. జలాశయాల నిర్మాణం
3. పశువులను ఎక్కువగా మేపడం
4. నిట్టనిలువు ఏటవాలు ప్రదేశంలో వ్యవసాయం చేయడం

589. కింది వాటిలో ఏ నేలలకు తక్కువ నీటి పారుదల సౌకర్యం అవసరం?
1. నల్లరేగడి 2. ఒండలి నేలలు
3. ఎర్రనేలలు 4. లాటరైట్ నేలలు

590. ఒండలి నేలలు సారవంతమైనవి ఎందుకంటే?
1. అత్యధిక హ్యూమస్ కలిగి ఉంటాయి
2. అధిక సున్నపురాయిని కలిగి ఉంటాయి
3. మొక్కలు గ్రహించగలిగిన అత్యంత సూక్ష్మ ఖనిజ రేణువులను కలిగి ఉంటాయి
4. దీన్ని రబీ, ఖరీఫ్ పంటకు ఉపయోగించవచ్చు

591. ఒండలి నేలల్లో ప్రధానంగా ఏవి ఉంటాయి?
1. అత్యధిక జీవ పదార్థం
2. తక్కువ హ్యూమస్
3. తక్కువ సారం 4. అధిక ఇసుక

592. కింది ఏ నేలకు అతి స్వల్పంగా దుక్కి దున్నడం అవసరం?
1. ఎర్రనేలలు 2. నల్లనేలలు
3. లాటరైట్ నేలలు 4. ఒండలి నేలలు

593. కింది ఏ నేలకు తక్కువ రసాయన ఎరువులు అవసరమవుతాయి?



1. ఒండలి నేలలు 2. ఎర్ర నేలలు
3. మెట్ట ప్రాంతాల్లోని గోధుమ వర్ణం గల మృత్తిక 4. లాటరైట్ నేలలు

594. కింది ఏ మృత్తికలను రెగర్ అని సంబోధిస్తారు?
1. నల్ల రేగడి 2. ఒండ్రు మట్టి
3. లాటరైట్ 4. ఎర్ర నేలలు

595. కింది వాటిలో సంప్రదాయేతర ఇంధన వనరు ఏది?
1. జల విద్యుత్ 2. థర్మల్ విద్యుత్
3. సౌరశక్తి 4. పవన శక్తి

596. లఘువేలా తరంగాలు ఏర్పడటానికి కారణం?
1. సూర్యుడు, చంద్రుడు దగ్గరగా ఉండటం
2. సూర్యుడు చంద్రుడు ఒకదానికొకటి వ్యతిరేక దిశలో ఉండటం
3. సూర్యుడు, చంద్రుడు భూమికి లంబదిశలో ఉండటం
4. సూర్యుడు, చంద్రుడు ఒకే మార్గంలో ఉండటం

597. వేడిగాలిని చలిగాలి చుట్టుముడితే కింది వాటిలో ఏది సంభవిస్తుంది?
1. చక్రవాతాలు
2. వేగంగా వీచే బలమైన పవనాలు
3. ప్రతి చక్రవాతాలు
4. శీతల పవనాలు

598. వర్షం వల్ల, నదుల వల్ల, పవనాల వల్ల భూమి క్రమంగా కొట్టుకుపోవడాన్ని ఏ విధంగా పిలుస్తారు?
1. క్రమక్షయం 2. ఆకు రాల్చడం
3. అపఘర్షణ 4. అపక్షయం

599. పర్యావణంలో ఉండేది?
1. భౌతిక వాతావరణం
2. జీవ పదార్థాలు
3. భౌతిక వాతావరణం, అందులో జీవించే ప్రాణులు
4. జలావరణం

600. రుతుపవనాలు వాటి పరిమాణాన్ని మినహాయిస్తే అవి ప్రధానంగా?
1. భూమి నుంచి సముద్రం వైపు వీచే పవనాలు
2. వ్యాపార పవనాలు
3. పశ్చిమ పవనాలు 4. స్థానిక పవనాలు

601. సూర్యుడికి భూమి అతి దగ్గరగా వచ్చే రోజు ఏది?
1. జనవరి 3 2. డిసెంబర్ 23
3. మే 21 4. జూన్ 21

602. సూర్యుడికి భూమి అతి దూరంగా వచ్చే రోజు ఏది?
1. జూలై 4 2. డిసెంబర్ 21
3. మే 27 4. జూన్ 27

603. హిందూ మహాసముద్రంలో చాలా లోతైన ప్రదేశం ఏది?
1. జావాట్రెంచ్
2. అడ్రియాటిక్ తీరం
3. అండమాన్ తీరం 4. కార్ల్స్‌బర్గ్ రిడ్జ్

604. పర్వతం కనీస ఎత్తు?
1. 900 మీటర్లు 2. 600 మీటర్లు
3. 950 మీటర్లు 4. 450 మీటర్లు

605. కేటర్ అంటే?
1. అగ్ని పర్వత ముఖ ద్వారం
2. గ్రహం
3. అగ్ని పర్వతం 4. పర్వత శిఖరం

606. హిమానీనదాల వల్ల క్రమ పద్ధతిలో నిక్షేపితమైన చిన్న చిన్న గుట్టలను ఏమంటారు?
1. ఎస్కార్‌లు 2. డ్రమ్లిన్లు
3. సర్కులు 4. స్టాలమైట్‌లు

607. వెసూవియస్ అగ్నిపర్వతం ఏ రకానికి చెందింది?
1. క్రియాశీల 2. నిద్రావస్థ
3. మృతప్రాయం 4. చురుకైన

608. సూర్యుడి నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాలను భూమిపై ప్రసరించకుండా ఆపేది?
1. ఓజోన్ ఆవరణం 2. ట్రోపో ఆవరణం
3. స్ట్రాటో ఆవరణం 4. ఐనో ఆవరణం

609. సమశీతోష్ణ మండల గడ్డి మైదానాల్లో ప్రసిద్ధి చెందిన జంతువులు?
1. అడవి దున్నలు 2. ఏనుగులు
3. సింహాలు 4. పులులు

610. ఆర్థిక పరిపుష్టి కోసం ఎక్కువగా ఉపయోగపడే అడవులు ఏవి?
1. మాంగ్రూవ్ అడవులు
2. శంఖాకార అడవులు
3. సతత హరితారణ్యాలు
4. రుతుపవన అరణ్యాలు

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 581-1 | 582-4 | 583-3 | 584-4 |
| 585-2 | 586-3 | 587-2 | 588-1 |
| 589-1 | 590-3 | 591-2 | 592-2 |
| 593-1 | 594-1 | 595-3 | 596-3 |
| 597-1 | 598-1 | 599-3 | 600-4 |
| 601-1 | 602-1 | 603-1 | 604-1 |
| 605-1 | 606-2 | 607-2 | 608-1 |
| 609-1 | 610-1 | | |

తెలుగు అకాడమీ సౌజన్యంతో